


(మోడల్స్ : వి. వి. రావ్, విజయ    ఫొటో : జి. రామచంద్రరావు)

బస్టాండ్ కోలాహలంగా వుంది. ఎవరికి వారే హడావుడిగా వున్నారు. బస్ వస్తే దాన్ని మింగేసేటట్టు వున్నారు. అక్కడే ఓ యువకుడు సెల్‌గా ఒక బుక్ చేతపట్టుకుని బస్‌కోసం కాబోలు ఎదురు చూస్తున్నాడు. నాగరికతంతా మూర్తీభవించినట్టు వున్నాడు. అంటే హిప్పీ, బెల్ బాటమ్. కుడిచేతికి గడియారం వగైరా అన్నీ, ఎంతకు బస్ రాకపోయేసరికి విసుగ్గా ముఖం పెట్టాడు. మెరుపులా అతని ముఖంలో సంతోషం ఎగిరి గంతేసింది. అతననుకున్నట్టు బస్ రాలేదు కాని దానికి బదులు ఒకఅమ్మాయి హడావిడిగా వచ్చింది భుజానికి కాలేజీ బాగ్‌తో వహ్. బస్ రాలేదని తెలుసుకొని ఒక పక్కగా నిలుచుంది.

అంతవరకు ఆమెను గమనిస్తున్న యువకుని పేరు ప్రసాద్. ప్రసాద్ ఆమెను చూడడంలేదు (క్షణమాగండి) ఆమె జడను తన్మయంగా చూస్తున్నాడు. ఎందుకనుకుంటున్నారా? ఆమె జడ దాదాపు ఆమె మోకాలి వరకుంటుంది. తాచు పామునే మరపిస్తుంది అందమైన ఆ జడకు అరింత అందంగా క్లిప్ పెట్టింది. ఆమె నడుస్తుంటే ఆ జడ అందంగా సింపుల్ పెండులమ్‌లా వయ్యారంగా వూగుతోంటే ఒక్క ప్రసాద్ ఏం ఖర్మ ఎవరైనా చూసి తీరాల్సిందే. అదే.... అదే.... ఆ జడే పదిహేనురోజులనుండి ప్రసాద్‌ను ఊపిరి సలపనివ్వడంలేదు.

ఆ జడ తాలూకు అమ్మాయి అంత అందగత్తె కాకపోయినా అందవిహీన మాత్రంకాదు ఆమె అందమంతా ఆ జడలోనె వుంది. ఆమె కూడా ప్రసాద్‌ను పదిహేను రోజులనుండిగమనిస్తున్నది. అతను తనను చూడడం, తాను చూస్తే చూడనట్టు నటించడం అన్నీ పసిగట్టింది ఆమె తక్కువేం తినలేదు.

ప్రసాద్ ఎవరితోనైనా మాటాడుతుంటే దొంగచాటుగా చూసేది. అతను నవ్వుతుంటే అతని అందమైన పలువరసను ఆపేక్షగా చూసేది. "ఓహ్ మనిషే అందం. దాంతో పాటు అతని పలువరస మరింత అందం టూత్ పౌడర్ అడ్వర్‌టైజ్‌మెంటులా" అని తనతో తాను నవ్వుకొనేది ఆ అమ్మాయి.


ఆమెకు తెలియకుండానే అతనిపై ప్రేమ పుట్టుకురాసాగింది. కాలేజి వున్నా లేకపోయినా అతనికోసం గ్యారంటీగా వచ్చేది. అతనూ వచ్చేవాడు. ఇద్దరికిద్దరు తోడుదొంగల్లావున్నారు

* * *

ప్రసాద్‌కు నిద్రపట్టడంలేదు ఎలాగైనా ఆమె వివరాలు కనుక్కోవాలి. అదే ధ్యేయంగా పెట్టుకుని కిందామీదాపడి ఎలాగో ఓలాగ ఆమె ఇల్లు, ఆమె పేరు అతి కష్టంగా తెలుసుకోగలిగాడు.

అబ్బ! కరుణ. ఆహా! కాదు. ఆ పేరుకంటే జడే అందంగా వుంది. ఓహ్ అలాటి జడను తను జన్మలో చూడలేదు. ఎంత అదృష్టవంతురాలు కరుణ. కుచ్చులు. కుచ్చులుగా వుండే ఆ జడ అతని కళ్ళలో మెదులుతూంది. అప్పటి వరకు ఇదే ఆలోచనలతో సతమతమవుతూ మంచం సాంతం పొర్లుతున్న ప్రసాద్ చటుక్కున లేచికూర్చున్నాడు. ఏదో ఉపాయం తట్టినట్టుంది. అందుకే .... రాజు

జంకుతూ, ప్రాణం బిగపట్టి చిరునవ్వు విసిరాడు కరుణవైపు. కరుణకు సంతోషంతో మూర్ఛ వచ్చినంత పనయింది. నన్ను కాదేమోనని మనసుని సరిపెట్టుకుంది.



వెడలె సభకు....అని పాడుతూ ముసుగుతన్ని నిద్రకుపక్రమించాడు.

తెల్లవారి లేచి ఇస్త్రీ పాంటు బుష్షర్టు వేసుకొని కాస సెంటు రాసుకొని టిప్‌టాప్‌గా తయారయి అద్దంలో చూచుకున్నాడు. తను అందగాడినని నిర్ధారణ చేసుకొని బస్టాండ్ చేరాడు. అతని కళ్ళు మిల మిల మెరిసాయి. కారణం అతనికి జడ ప్రత్యక్షమయింది

జంకుతూ ప్రాణం బిగపట్టి చిరునవ్వు విసిరాడు కరుణవైపు. కరుణకు సంతోషంతో మూర్ఛ వచ్చినంత పనయింది. నన్ను కాదేమో అని సరిపెట్టుకుంది. కాని మనసు నిన్నే అనే అని హెచ్చరించటంతో అతనివైపు చూసింది.

ఇదే అవకాశముగా చూస్తున్న ప్రసాద్ మరింత ధైర్యంగా చిరునవ్వేం ఖర్మ అని విలాసంగా నవ్వాడు.

కరుణ సిగ్గుతో మెలికలు తిరిగింది. నేనూ అంటూ ఆమె జడ అదేపని చేసింది.

ప్రసాద్ జాగ్రతగా రెండడుగులు ముందుకేసాడు. ఆమెకు ఏం అయ్యిందో ఆమె ఓ అడుగు ముందుకేసింది ఇద్దరి మధ్యన రెండు గజాల దూరం మిగిలింది

ప్రసాద్ "అలస్యం అమృతం విషం" అనేది గుర్తుంచుకొని ఇక ఆగలేక "ఎందాక మీరు" తెలియనట్టే అడిగాడు.

"పాతబస్తీ వరకు" అంది పెద్ద మీకు తెలియదా అన్నట్టు చూసి. ఇద్దరికీ ఏమేమో మాట్లాడాలని వుంది. కాని ధైర్యం చాలట్లేదు. వారా తాపత్రయంలో వుండగానే—

బస్ దుమ్ము లేపుకుంటూ రాకెట్‌లా దూసుకొచ్చింది

కరుణ బస్‌వద్దకు వెళ్ళటం చూసి తను నడిచాడు ప్రసాద్. తాను వెళ్ళే బస్ కాకపోయినా కరుణతోపాటు ప్రసాద్ ఎక్కాడు బస్‌లోకి. అంతా రష్‌గా రద్దీగా వుంది ప్రసాద్‌కు సీటు దొరికింది.

"అతనికేం హాయిగా కూర్చున్నాడు" అని తనకు సీటు దొరకలేదనే అక్కసుతో అనుకొంది పైన రాడ్ పట్టుకొని వేలాడే కరుణ.

తన ప్రక్క సీట్లో మరొకళ్ళు కూర్చోవచ్చు కరుణని కూర్చోమంటే .... "ఊహు ఏమన్నా అనుకుంటుందేమో" చూద్దాం ఏమవుతుందో అని ధైర్యం తెచ్చుకొని ప్రసాద్ "ఇఫ్ యు డోంట్ మైండ్ (అనీ మొదట ఇంగ్లీషులో నరికి) మీకు అభ్యంతరము లేకపోతే ఇక్కడ కూర్చోండి" అని ప్రక్క సీటు చూపించాడు.

"దీని భావమేమి తిరుమలేశ" అన్నట్టు అతని వైపు చూసి అక్కడ కూర్చోవడానికి తటాపటాయించింది. ఆ ఆలోచనలో వుండగానే ఎవరో గట్టిగా తోసారు కరుణని. ఆ తోపుకి ప్రసాద్ చూపించిన సీట్లో కూలబడింది.

ఆ విసురులో ఆమె జడ ప్రసాద్ ముఖాన్ని ముద్దెట్టుకుంది. అబ్బ' అనుకున్నాడు ప్రసాద్. అతని కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"సారీ" అంది కరుణ నొచ్చుకున్నట్టు.

"ఫర్వాలేదు ఈ మాత్రానికే" అని చిన్నగా నవ్వాడు.

కరుణ ప్రాణం ఎవిటో ఊపిరాడనట్లుంది అతి సంతోషముతో. కాని తంతే పరుపులో పడ్డట్టయ్యింది ప్రసాద్ పని. ఆ మాట ఈ మాట మాటాడి కుటుంబ విషయాలు కూపీ లాగసాగాడు. కులం. గోత్రం అన్ని తెలుసుకున్నాడు ఫర్వాలేదు ఒకటే కులం అని తృప్తిపడ్డాడు (బహుశ అతడు అభ్యుదయ భావాలు కల యువకుడు కాడేమో)

ఇద్దరూ ఫ్రీగా మాటాడుకోసాగారు. ఇంక భరించలేక అనుకుంటూ "మీ జడ చాల

జాగుందండీ" అన్నాడు. ఆమె ఆశ్చర్యంతో చూసింది అతని వైపు.

ఆ తరువాత రెండు సార్లు ఏదోవిధంగా కలుసుకున్నారు.

* * *

కరుణను విడిచి తానుండలేనని విర్రయాని కొచ్చి ధైర్యంగా కరుణ తల్లితండ్రులతో కట్నం లేకుండ కరుణను పెళ్ళాడుతానని చెప్పాడు. కుల, గోత్రాల పేకరణానంతరము హాయిగా నిట్టూర్చారు. కులం ఒకటే అంతే కాక బీరకాయ పీచులాంటి చుటరికం కలవనే కలిసింది. అందుకే ఘనంగా ప్రసాద్. కరుణల పెళ్ళి వైభవంగా చేసారు.

ఆ రాత్రి ఇద్దరు ఒకరిపై ఒకరు తమ ప్రేమను గాఢంగా వెలిబుచ్చుకోసాగారు.

భార్య జడను చేతిలోకి తీసుకొని ప్రసాద్ "కరుణా, ఈ జడ నా ప్రాణం" అని తన్మయంగా అంటూ జడను మెడచుట్టు పాములా చుట్టుకొన్నాడు. క్లిప్ లేకపోవడంతో సగం జడ వూడిపోయింది. "అయ్యో క్లిప్ పెట్టలేదు తీసుకొస్తానుండండి" అని లేవబోయింది కరుణ.

"ఇప్పుడెందుకు లెద్దు ఆ క్లిప్" అంటూ జడ పట్టుకు లాగాడు. అంతే అతని తల తిరిగి పోయింది. ఎందుకో తెలుసా? బారెడు పొడ వున్న సవరము అతని చేతి కూడొచ్చింది. సన్నగా తోకలా వున్న జడను చూసి అతని మతిపోయింది.

కరుణ తప్పు చేసినటు తలవంచుకొంది.

"కరుణా నీ జడ కాదా?" తెల్లబోతూ అడిగాడు.

కాదన్నట్టు తలూపింది. (తెలుస్తూనే వుందిగా అసలు జడ కాదని మళ్ళీ అడగడం దేనికి అని అనుకుంది కరుణ)

"నాకెందుకు చెప్పలేదు" బేలగా అడిగాడు.

కరుణ తల ఎగరేసి "చెపితే ఈ పెండ్లి ఇంత సులభంగా జరుగుతుందని నేననుకోను. మా వాళ్ళు నాకు సంబంధాలు తేవడానికి తంటాలు పడుతున్న సమయంలో మీరు దేవుడిలా వచ్చారు. అంతేకాక మీరు మాటల మధ్యలో నా జడను తన్మయంగా చూస్తూ "మీ జడ చాలా అందంగా వుందండీ" అన్నప్పుడే మీకు చెప్పేద్దామనుకున్నా. కాని అది బెడిసికొడుతుందని నాకు తెలుసు. ఎలా చెప్పాలా అని అనుకున్నా. నోటితో చెప్పలేక చేతద్వారా.... అంటే కావాలనే క్లిప్ పెటలేదు ఎలాగైనా మీకు తెలియాలని. వంద అబద్ధాలాడి ఒక్క పెండి చెయ్యమనలేదా పెద్దలు. నేను ఒక్క అబద్ధమేగా ఆడింది" అని ప్రసాద్ కళ్ళలోకి సూటిగా చూసింది.

అతని ముఖం అంతలా ఎందుకు పాలిపోయిందో అర్థం కాలేదు కరుణకు.

అబ్బ! ఎంతమంచివారు ఒక్కమాటయినా అనలేదు అనుకొని అతని ముఖాన్ని చేతిలోకి తీసుకొని "ఎందుకండీ అంతలా ముఖం పెడతారు. నాకు మీ పలువరుసంటే ఎంత ఇష్టమో మీకు తెలుసా" అని మురిపెంగా అన్నది కరుణ.

అతనేమో అయినటు ఉలిక్కిపడ్డాడు. అంతలోనే చిరునవ్వు విరిసింది అతని వదనంలో.

"అలాగా" అయితే నువ్వు ఇంక తొంభై తొమ్మిది అబద్ధాలాడొచ్చు నన్న మాట. "కానీయ్ ఏం చేస్తాం" అన్న అతని మాటలకు కరుణకు ప్రాణమొచ్చింది.

ఆ రాత్రి గడిపారు ఆనందంగా.

* * *

తెల్లవారి ఐదు గంటలవుతుంది. కరుణ పక్కకు చూసింది ప్రసాద్ లేడు. త్వరగా లేచారు అనుకొని బయటకొచ్చింది. బాత్ రూంలో లైటు వెలుగుతుంది బాత్‌రూం వైపు చూసింది. తలుపులు తీసి వున్నాయి ముఖం కడుక్కుంటున్నారేమో అనుకొంది. అంతలో ఒక చిలిపి పని చెయ్య బుద్ధయింది. కూజాలొని చల్లని నీళ్ళు కొన్ని చేతిలోకి తీసుకొంచి 'ఉలిక్కిపడాలి ప్రసాద్" అనుకొని పిల్లిలా మెల్లగా వెళ్ళి నీళ్ళు ప్రసాద్‌పై చల్లబోయింది. కాని వెంటనే ఆ నీళ్ళు జారిపొయ్యాయి. ఆమెకు తలపై పిడుగు పడ్డట్లయింది. ఎందుకనుకుంటున్నారా?

వాష్ బేసిన్ దగ్గర ప్రసాద్ తాపీగా తన కట్టుడు పళ్ళను కడుగుతున్నాడు.

కరుణ కళ్ళు నులుముకొని చూసింది. తాను అంతలా ఇషపడిన పళ్ళు కట్టుడు పండ్లన్న మాట. భర్తకు ముందరి పండ్లు లెవ్వనుకుంటే కడుపులో నుండి దుఃఖం తన్నుకొచ్చింది.

కరుణకు చటుక్కున గుర్తొచ్చింది, "ఓహో ఇందుకేనేమో రాత్రి – "నేను చేసిన తప్పుకు ఒక్కమాటయినా అనలేదు. నేను ఏ తప్పయితే చేసానో తప్పు ఆయన చేసారు" ఒక వైపు బాధ, మరోవైపు కోపం ఎలాగో నిగ్రహించుకొని "మీరేం చేస్తున్నారు' అన్న కరుణ మాటలకు చేస్తున్న పని ఆపి, చిప్పున తలెత్తాడు ప్రసాద్.



మంచి సంబంధం

"ఏమిటండీ! అంతగా వెతుకుతున్నారు?" అడిగాడు మాధవరావు, మన్మధరావుని.

"నేను తింటున్న చాక్లెట్ కింద పడిపోయింది" అన్నాడు మన్మధరావు.

"పోనివ్వండి. దానికోసం అంతగా వెతకాలా?" అన్నాడు మాధవరావు.

"దానికి నా బంగారు కట్టుడు పన్ను అతుక్కుపోయిందయ్యా బాబూ!" మొత్తుకున్నాడు మన్మధరావు.

-భాస్కర్ బ్రమరాంబ (తిరుపతి)

రెండుచేతుల్తో

-పండరినాధ్

'యువరానర్ - సాక్షిధారాలను బట్టి, ఈ ముద్దాయే ఎడమచేత్తో ఒకసారి, కుడి చేత్తో మరోసారి, కత్తితో పొడిచి ఈ హత్యను చేసాడని తేలుతోంది...!!



# స్నేహలత

## బి.ఎస్.వి.ఆర్. భాస్కర్

బి. ఎస్సీ రెండవ సం 19 సం. స్టాంపుల సేకరణ. మార్పిడి. కలం



స్నేహం. ఫొటో గ్రఫీ. సైన్స్ పుస్తకాలు చదవడం. ఫస్ట్‌డే కవర్ల సేకరణ ఇష్టాలు.

రాధావిలాస్ మహల్. బొందాడ వారి వీధి పాలకొల్లు 534260.

• ఎ. వి గోపాలరెడ్డి

బియస్సీ. సినిమాలు చూడటం, పత్రికలు చదవటం. కలంస్నేహం హాబీలు ఎ.పి. కాటిబెడ్స్ ఎదురుగా, దిన్నె దేవరపాడు పోస్టు. కర్నూలు

• వి వెంకటేశ్వరరెడ్డి

బి కాం రాజకీయాలు చర్చించుట. గిటారు వాయించుట. చిత్రలేఖనం హాబీలు. చిందుకూరుపోస్ట్ నంద్యాల తాలూకా. కర్నూలు జిల్లా

• కె. ప్రతాప్

వయసు 17 సం. ఎస్. ఎస్. సి పాటలు పాడటం, రేడియో కార్యక్రమాలు వినటం. సినిమాలు చూడటం, పత్రికలు చదవటం హాబీలు. ఇం. నెం. 5, పికెట్, పిమలిపుర. సికింద్రాబాద్-3

• జి హరీష్‌కుమార్

వయసు 20 సం. బి కాం. సినిమాలు చూడటం, పుస్తకాలు చదవటం, కలం స్నేహం హాబీలు. ఇంటి నెం. 17-7-18 యాకుత్‌పురా, బడాబజార్ హైదరాబాద్ 23

• పి ఎ గోపాలకృష్ణ

వయసు 22 సం. బి కాం. చిత్రలేఖనం. పుస్తకాలు చదవటం, కలం స్నేహం హాబీలు. ఇంటి నెం 260/ఎ రైల్వే క్వార్టర్స్ రాంజీనగర్ గుంతకల్ 515801.

• ఇ టి. రామారావు

బి కాం. పుస్తకాలు చదవటం సినిమాలు చూడటం. కలంస్నేహం హాబీలు వర్క్స్ అసిస్టెంట్. ఇండియన్ స్పేస్ రిసెర్చి ఆర్గనైజేషన్. శ్రీహరి కోట 524124.

• వెంకుమహంతి మన్మథ పట్నాయక్

బి ఎ. శ్రీలంక రేడియో కార్యక్రమాలలో పాల్గొనటం. కలంస్నేహం హాబీలు. సీనియర్ టైపిస్ట్. ఎగ్జామినేషన్ (కాన్‌ఫిడెన్షియల్ సెక్షన్. బరంపురం యూనివర్సిటీ 760007 ఒరిస్సా.

• జి శంకర్ మోహన్‌బాబు

25 సం. ఎం కాం. పత్రికలు చదవటం. కామెంట్రీ వినటం. సినిమాలు చూడటం. కలం స్నేహం హాబీలు ఇంటి నెం. 28-8-14 జె పి. నగర్. నంద్యాల, కర్నూలు జిల్లా 518502

• రఘునాధ్ పి

24 సం సి.ఎ. సినిమాలు చూడటం స్టాంపుల సేకరణ. రేడియో వినటం. కలం స్నేహం హాబీలు. 31 రంగారావ్ రోడ్డు శంకరపురం, బెంగుళూరు 560004

• బి వి చలపతిరావు

వయసు 19 సం సినిమాలు చూడటం. పత్రికలు చదవటం. కలం స్నేహం హాబీలు. 3-2-504/ఎ చెప్పల్‌బజార్, కాచిగూడ. హైదరాబాద్-27

• వై. మల్లికార్జునరావు

28 సం. సినిమాలలో నటించటం, నాటకాలు వేయుట. ఫొటోగ్రఫీ, కలంస్నేహం హాబీలు ఇంటి నెం. 16-2-105/3 రైస్‌మిల్‌దగ్గర మలక్‌పేట, హైదరాబాదు 500036

• ఎం. పద్మ

వయసు 16 సం ఇంటర్ ద్వితీయ సం. పుస్తకాలు చదవటం, విజ్ఞాన విషయాలు తెల్సుకోవటం, కలం స్నేహం హాబీలు. ఇంటి నెం. 1-8-431/ఎ. చిక్కడపల్లి. హైదరాబాదు-20

• పి. సునీత

వయసు 21 సం. ఎం.కాం. ప్రథమ సం. వీణ వాయించటం. పుస్తకాలు చదవటం. కలంస్నేహం హాబీలు. కేరాఫ్. పి వరలక్ష్మి. కె. అగ్రహారం. జగన్నాయక్‌పూర్. ఇంటి నెం. 59-15-7. కాకినాడ-2 ❋

## స్నేహానికి సుస్వాగతం

స్నేహలత శీర్షికలో ఫోటోలు కూడా ప్రచురించాలనే పాఠకుల కోరికను పురస్కరించుకుని ఈ శీర్షికను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అనుకుంటున్నాము.

ఫోటోల ప్రచురణకై ఉత్సాహపడేవారు 'ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక'కు ఒక సంవత్సర చందా ( 54 ) కట్టవలసి వుంటుంది. తమ తమ వివరాలతో పాటు 1. మనియార్డరు రసీదు 2. (క్రింది) కూపన్‌ని కూడా జతచేసి పంపించాలి.

స్నేహలతకు వచ్చే వేలాది ఉత్తరాలను దృష్టిలో వుంచుకుని 'కూపన్' పద్ధతి ప్రారంభించాము. మామూలుగా ఈ శీర్షికలో పాల్గొనదలచిన వారు కూడా ఈ క్రింది 'కూపన్'ను తమ వివరాలతోపాటు విధిగా జతచేసి పంపించగోర్తాము.

—ఎడిటర్

ఎడిటర్.

ఆంధ్రభూమి.

సచిత్ర వారపత్రిక.

స్నేహలత శీర్షికలో నా వివరాలు ప్రచురించగోర్తాను. ఈ శీర్షికను స్నేహంకోసం తప్పితే వేరే ఏ విధంగానూ దుర్వినియోగం చెయ్యనని హామీ ఇస్తున్నాను.

సంతకము.

---

అతడు కలలో కూడా ఊహించలేదు కరుణ ఇపుడే నిద్రలేస్తుందని. మాటల సందర్భంలో కరుణే చెప్పింది తనకు నిద్రంటే ఇష్టమని ఉదయం ఏడు గంటలకుగాని లేవనని. "కరుణా అప్పుడే లేచావా" అని నవ్వాడు.

అతని నోరు చూసి కరుణకు ఏడ్పు వచ్చింది

"మీవి.... మీవి నిజమైన పండ్లనుకున్నాను"

"నిజమైన పండు కావు కరుణా ! ఒకసారి ఆక్సిడెంటయింది నాకు. అప్పుడు ముందరి నాలుగు పండ్లు విరిగాయి. విధిలేక కట్టుడు పండ్లను కట్టించుకొన్నాను. తప్పా కరుణా నువ్వే చెప్పావుగా వంద అబద్ధాలాడి ఒక్క పెండ్లి చెయమన్నారు పెద్దలని. నేను ఒకే ఒక అబద్ధంతో సరిపెట్టుకున్నాను" అని ఆమె మాట ఆమెకే తిప్పాడు.

కరుణ అయోమయంగా ప్రసాద్ వైపు చూసింది.

"డియర్ కరుణా. నీ జడకు నా పండ్లు చెల్లు. చూశావా మనము అనుకున్నట్లు కొన్ని జరగవు. అందుకే అన్నారేమో "తానొకటి తలచిన దైవమొకటి తలచునని" ఏనీ హౌ బాధపడే పనిలేదు" హాయిగా వుందాం అన్నాడు ప్రసాద్ ❋